06ATP27_06ATP27.qxd 22-02-2024 PM 10:24 Page 1



## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ఇంత వరకు ప్రకటించలేదు

**- నియోజకవర్గ అబ్జర్వర్ పార్థసారధిరెడ్డి - తెలుగుదేశం పార్టీని కొందరు అదేపనిగా దురుద్దేశ్యంతో బ్రష్టు పట్టించాలని చూస్తున్నారు - తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ పుకార్లను ఏ ఒక్కరు నమ్మవద్దండి**

మడకశిర టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మడకశిర టిడిపి పార్టీ అబ్జార్వర్ పార్థసారధి రెడ్డి

మడకశిర నియో జకవర్గ తెలుగు దేశంపార్టీ అబ్జర్వర్ పార్థసారధి అను నేను ఇందుకు మూలంగా నియోజకవర్గ టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ఇంత వరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మడకశిరకు టిడిపి పార్టీ అధిష్టానం ఎవరిని నిర్ణయించలేదు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ఏ ఒక్కరు నమ్మవద్దండి. తెలుగుదేశ oపార్టీ అధిష్టానం ప్రజల అభిప్రాయాని ్న, నాయకుల, కార్యకర్తలు, అభిప్రాయాల ను అంతా తెలుసుకొని ఒకటికి పది సార్లు ఆలోచన చేస్తుంది. గత నాలుగు న్నర సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి ఎవరు పనిచేశారు, తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార యక్రమాలలో త్రికరణ శుద్ధిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్న వారు ఎవరు. అలాంటి వారిని తెలుగుదేశం పార్టీ అందరి సమక్షంలో పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ జాతీయ అధ్యక్షులు నిర్ణయం తీసుకొని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని నిర్ణయిస్తారు. అంత వరకు మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు ఈ పుకార్లను నమ్మవద్దండి ఈ రోజు ఓ పత్రికలో వచ్చిన వార్తకు పార్టీకి ఎటువంటి సంబంధం లేదు ఎవరూ నమ్మవద్దని కొందరు తెలుగుదేశం పార్టీని బ్రష్టు పట్టించాలని ఒక దురుద్దేశ్యంతో చూస్తున్నారని ఈ సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని ఎవరు నమ్మవద్దని నేను నమస్కరిస్తూ కోరుకుంటున్నాను.

## గ్రామాల్లో బిజెపి ప్రజాపోరు యాత్ర

పెనుకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న బిజెపి నాయకులు

పెనుకొండ మండల మునిమడుగు గుంటూరు పంచాయితీల్లో భభారతీయ జనతా పార్టీ ప్రజాపోరు యాత్ర గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యనమల రామకృష్ణ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అవినీతి పాలన చేస్తోందన్నారు. కేంద్ర పథకాలన్నీ తమ పథకాలంటూ స్టిక్కర్లే వేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజా పోరు యాత్రలో కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు కరపత్రాలు, క్యాలెండర్ల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ ఎం.రవి, మండల అధ్యక్షుడు మధుసూధన్, పట్టణ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, సీనియర్ నాయకులు హనుమంతు యాదవ్, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయండి

**- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి**

పెనుకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశ: భవనంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడం సమంజసం కాదన్నారు. కొందరు అధికారులు సమావేశానికి వచ్చిన ముచ్చట్లు పెట్టుకోవడం పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించేందుకే సమావేశాలు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. సమావేశానికి హాజరు కఆని అధికారులకు నోటీసులుపంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విశ్వమోహన్, వైస్ ఎంపిపిలు చంద్రకళ, రామాంజినేయులు, హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, మండలవిద్యాశాఖ అధికారుల, హోమీపథకం ఏఒ, వ్యవసాయ అధికారి గ్రామీణ నీటి సరఫరా మండలాధికారి తదితర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సికె పల్లి మోడల్ స్కూల్‌లో లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న రాష్ట్ర బృందంలోని అజయ్

శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో లర్నింగ్ ఇంప్రూవ్ మెంట్‌ప్రోగ్రాం అమలును రాయచోటి డైట్ ప్రిన్సిపాల్ అజయ్ ఆధ్వర్యంలోని స్టేట్ కమిటీ రెండు బృందాలుగా విడిపోయి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని చెన్నేకొత్తపల్లి ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బృందంలోని అజయ్ మాట్లాడుతూ.. ఈ లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం పిల్లల్లో ధారాళంగా చదవడం, రాయడం సామర్థ్యాలు పెంచడం కోసం ఉద్దేశించబడిందని అలాగే పిల్లలు స్వేచ్ఛగా, ఉల్లాసంసగా అభ్యసనంలో పాల్గొనేలా చేస్తుందని అన్నారు. అలాగే సిఐపిఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలోని అందరు టీచర్స్‌కి లిప్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందని దాని ఫలితాలు తరగతి గదిలో ప్రతిబింబించే లా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొదటి రోజు పర్యటన సంతృప్తి నిచ్చిందని రాష్ట్ర బృందం తెలియజేసింది. రాష్ట్ర బృందంలోని విషయ నిపుణులు ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జ రిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మహేంద్ర రెడ్డి, ధర్మవరం మండల విద్యాశాఖాధికారి గోపాల్‌నాయక్ లిప్ రాష్ట్ర కమిటీ సభ్యులు, విజయ్‌కుమార్, శివారెడ్డి, శ్రీనివాసులు, డేవిడ్ పాల్గొన్నారు.

## గుత్తిలో అగ్ని ప్రమాదం

గుత్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



అగ్ని ప్రమాదం జరిగిన దృశ్యం

పట్టణంలోని తాడిపత్రిరోడ్డులో రెండు దుకాణాలకు నిప్పంటుకోగా ఆస్తి నష్టం సంభవించింది. వెంకటేష్‌కు చెందిన మంగళషాపు, సురేష్‌కు చెందిన గుజిరీ దుకాణంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో దుకాణాలు కాలిపోయి ఆస్తి నష్టం సంభవించింది.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలు వచ్చినా.. ఈవో నియామకంలో జాప్యం!

**అమరాపురం,పిబ్రవరి 22,ప్రభాతవార్త:** దక్షిణ భాతరదేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రంగా భక్తులు కొలచే ఆరాధ్య ధైవమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్నా కూడా దేవాదాయ శాఖ ఈఓ నియమకంలో ఉన్నతాధికారులు జ్యాప్యం చేస్తున్నట్లు భక్తులు చర్చించుకోవడం గమనార్హం. శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమై దాదాపు 7 రోజుల పాటు వైభవంగా జాతర నిర్వహిస్తారు. వచ్చే నెల మార్చి 8 నుండి శివరాత్రి ఉత్సవాలు జరిగేందుకు సమయం అసన్నమైనా కూడా దేవాలయాన్ని పరిరక్షణ చేసే దేవాదాయ శాఖ ఈఓనియామకం త్వరితగతిన చేపట్టాల్సినఅవసరం ఎంతైనా ఉంది. ఇటీవల దేవాదాయ శాఖ ఈఓగా ఉన్న నాగేంద్ర ప్రసాద్ రావు అనారోగ్యంతె అసుపత్రిలో చికిత్స పోందుతూ మృతి చెందడం విదితమే. ప్రస్తుతం ఆలయ కమిటీ చైర్మన్‌గా ఉన్న మంజునాథ్ ఈ విషయంగా ప్రభాతవార్త ప్రశ్నించగా ఈఓగా ఎవరూ బాధ్యతలు స్వీకరించలేదని త్వరలోనే దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు నియమకాలు చేపడతారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రతో పాటు కర్ణాటక ప్రాంతానికి చెందిన అనేక మంది భక్తులు సందర్శించే హేవావతి సిద్ధేశ్వర స్వామి దేవాలయానికి సత్వరమే ఈఓను అధికారులు నియమించి శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముస్తాబయేందుకు కృషి చేయాల్సిన అవసరం అధికారులపై ఉంది.

## 24న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం

**అమరాపురం,పిబ్రవరి 22,ప్రభాతవార్త:**



శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలో వెలసిన శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు ఈ నెల 28 మాఘ బహుళ చవితి బుధవారం వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం మరియు ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి అభివృద్ధి కమీటీ వారు తెలిపారు. ఈ నెల 24వ తేదిన శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాన్ని మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం వారు తెలిపారు. అమరాపురంలో అతిపురతనముగా వెలసిన క్ష వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ ఆర్యవైశ్య సంఘం మరియు అమరాపురన మజార గ్రామస్తులు అమరాపురం, వీరాపురం, మద్దనకుంట, బంగారుపాళ్యం, వుల్లికుంట భక్తాదులచేత ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీవారి బ్రహ్మోత్సవ వేడుకలను తిలకించాలని అర్చకులు శ్రీనిది బట్టర్ కోరారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం..

**- ఐ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు సాకే శివానంద**

మడకశిర టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



బుల్ల సముద్రం గ్రామప్రజలతో చర్చిస్తున్న సాకే శివానంద

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని మడకశిరకు టిడిపి తరపున ఎమ్మెల్యే టికెట్ కోసం అభ్యర్థిగా ఆశిస్తున్నానని నన్ను నియోజకవర్గ ప్రజలు మంచి మనసుతో ఆదరించి ఆశీర్వదించాలని ఐటిడిపి రాష్ట్ర అధ్యక్షులు సాకే శివానంద ఓటర్లను కోరారు. నియోజకవర్గంలో పది రోజుల నుంచి సుడిగాలి పర్యటన చేస్తూ ప్రతి పంచాయితీలోనూ చర్చించారు. రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ, అంటు ప్రజలకు వివరించారు. మడకశిర టిడిపి పార్టీలో ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న అభ్యర్థి సాకే శివానంద ఐదు మండలాలలో ఉన్నటువంటి పంచాయితీలకు వెళ్లి ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాకే శివానంద మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రోడ్లపై ఉన్న గుంతలను సైతం ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం పూడ్చడం లేదన్నారు. పట్టణం పరిసర వీధుల్లోని ప్రజలతో కలిసి వారి సమస్యలు, ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. అమరాపురం, రొళ్ల, అ గళి, గుడిబండ, మడకశిర మండలాలలో తదితర గ్రామ పంచాయితీలలో పర్యటించారు. వైసీపీ నాయకులు అమాయక ప్రజలపై దౌర్జన్యాలుచేస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ రూ.15వేలు అందించడంతోపాటు ప్రతి రైతును ఆదుకుంటామని తెలిపారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలను ఆయన కోరారు.

## పాఠశాలను సందర్శించిన పట్టనాయకనహళ్లి నంజావదూత స్వామీజీ

**అమరాపురం,పిబ్రవరి 22,ప్రభాతవార్త:**



పాఠశాలను సందర్శించిన స్వామిజీ దృశ్యం

మండల కేంద్రంలో ఉన్న కుంచిటిగ వక్కలిగ కమిటీ ఆధ్వర్యంలో నడిచే శ్రీ సాయి విద్యా నికేతన్ పాఠశాలను సమీప కర్ణాటక ప్రాతానికి చేందిన పట్టనాయకన హళ్లి శ్రీ నంజవ దూత స్వామీజీ గురువారం సందర్శించా రు. ఈ సందర్భంగా మండల వక్కలిగ సంఘం అధ్యక్షుడు టీచర్ సి. హెచ్ హనుమంతరాయ, ప్రధానోపాధ్యాయుటు అనిత లక్ష్మి, ఏఒ పిజే తిప్పేస్వామిలు స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు స్వామీజీని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామీజీ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యాను అభ్యశించి మంచా ర్యాంక్‌లు సాధించాలని అశీర్వదించారు. అదేవిధంగా పాఠశాల కూడా చక్కని వాతావరణంలో ఉందని దీన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని యాజమన్యానికి సూచిస్తూ తన వంతు పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని స్వామీజీ పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో టీయర్ యంజారప్ప సోదరుడు శివన్న గృహప్రవేశ కార్యక్రమంలో స్వామీజీ పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

గుత్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఆత్మహత్యకు పాల్పడిన నరేష్ (ఫైల్‌ఫోటో)

మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన బోయ నరేష్ (22) అనే యువకుడు పురుగులమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బెంగుళూరులో ఓ పార్సిల్ సర్వీస్‌లో పనిచేస్తున్న ఇతను కడుపునొప్పితో బాధపడేవాడు. ఆపరేషన్ కూడా జరిగింది. అయితే సదరు యువకుడు బుధవారం రాత్రి పురుగులమందుసేవించగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, వైకాపా నేతలు పరామర్శించారు.

## ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

గుత్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్వామివారి కళ్యాణం చేస్తున్న దృశ్యం

పట్టణంలోని కోట ప్రాంతంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు గావించారు. పూలతో ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామినామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జకినీమాత ఉత్సవాలు

గుత్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పూర్ణకుంభాలతో ర్యాలీ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని గురువారం అరెకటికల ఆరాధ్య ధైవం సునామ జకినీమాత 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో హోమం, పూర్ణాహుతి, మహామంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక శ్రీషిరిడిసాయిబాబా దేవస్థానం నుండి జకినీమాత ఆలయం వరకు ముత్తైదువులు పూర్ణకుంభాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సురేష్‌రావు, సాయినాథ్, మల్లేష్‌రావు, జగత్, రామచంద్ర, లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పశువుల సంత వేలం పాట

గుడిబండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో జరుగు వారపు పశువుల సంతను గుడిబండ పట్టణానికి చెందిన సతీష్ అత్యధిక వేలంపాట దారుడిగా 80 లక్షల రూపాయలకు దక్కించుకోగా అలాగే కూరగాయల సంతను లక్షా 73 వేల రూపాయలకు పురుషోత్తం, దినసారి బస్టాండ్ రంగసీఫ్ 1.53 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్, ఈఓఆర్డి నాగరాజునాయక్ తదితర వేలం పాటదారులు స్థానికులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికే..

అగళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఆర్డిటి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మడకశిర ఆర్డిటి కార్యాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీలు విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి నిర్వహిస్తున్నట్లు ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున తెలిపారు. ఇలాంటి పరీక్షల్లో పాల్గొంటే విద్యార్థులు ఎక్కడైనా ఎలాంటి పోటీ పరీక్షల్లోనైనా పాల్గొని విజయం సాధించడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొని జీవితంలో మంచిగా స్థిర పడటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ పరీక్షల్లో పెనుకొండ మండలం గుట్టూరు ప్రథమ స్థానం లభించడం, ద్వితీయ స్థానం రొళ్ల మండలం ఊలికుంట విద్యార్థులు సాధించారని, మార్చి 7న అనంతపురంలో జరిగే పోటీ పరీక్షలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ ఓబులేసు, జయచంద్ర, లలిత, సుదర్శనరెడ్డి, సిబ్బంది రవికుమార్, వెంకటేష్, రామాంజి, జయరామప్ప పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారాన్ని మొదలు పెట్టన కాంగ్రెస్

**- జిల్లా ఉపాధ్యక్షులు కన్వీనర్, యూత్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ప్రచారం**

అగళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



గాయత్రి కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మడకశిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న సుధాకర్ గెలుపుకోసం అప్పుడే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని మొదలు పెట్టారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, కన్వీనర్ లోకేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, చిక్కవన్నప్ప, వన్నేష్, మారుతి, దేవరాజ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికీ పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని వివరించడంతోపాటు రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి తెలియజేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లనిరార్మణాలను గురించి వివరించారు.

## భర్త వేదింపులు తాళలేక హతమార్చిన భార్య

ధర్మవరం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మృతి చెందిన విశ్వనాథ్‌రెడ్డి

భర్త వేదింపులు తాళలేక భర్తను హతమార్చిన భార్య ఉదంతం ధర్మవరం మండల పరిధిలోని సీతారాంపల్లి రగామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై రూరల్ ఎసైస నరేంద్ర తెలిపిన వివరాల మేరకు సీతారాంపల్లి రగామంలో భర్త విశ్వనాథరెడ్డి, భార్య ధనలక్ష్మి కొంతకాలంగా జీవనం కొనసాగించేవారు. భర్త తాగుడుకు బానిసై భార్య ధనలక్ష్మిని వేదింపులకు గురి చేసేవాడని ఆయన తెలిపారు. ఈ క్రమంలో సహనాన్ని కోల్పోయిన భార్య ధనలక్ష్మి భర్త విశ్వనాథరెడ్డిని గొంతును టవల్‌తో చుట్టి, తలను బండరాతికి కొట్టింది. దీంతో అధిక రక్తశ్రావం కావడంతో భర్త విశ్వనాథ్‌రెడ్డి (38) అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భరత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఇద్దరు కుమారులు కలరు. స్థానికులు బందువులు ఆధారంగా ధర్మవరం రూరల్ ఎస్సై నరేంద్ర మృతుడి భార్య ధనలక్ష్మిపై కేసు నమోదు చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వైసీపీ పాలనలో అన్ని సమస్యలే

ధర్మవరం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పరిటాల శ్రీరామ్



వైసీపీ పాలనలో ప్రతి చోట సమస్యలకు నిలయంగా మారాయని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ గ్రామస్తులు తెలియజేశారు. గురువారం ధర్మవరం రూరల్ మండలం సిసి కొత్తకోట గ్రామంలో బాబు షూరిటీ-6 కార్యక్రమాన్ని శ్రీరామ్ నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బాబుసూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆ పథకాల వలన కలిగే లబ్ధి గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామస్తులు ఆయన దృష్టికి మౌలిక సదుపాయ సమస్యలు తీసుకొచ్చారు. గ్రామంలో తాగునీటి, డ్రైనేఈజ సమస్యలతోపాటు గ్రామంలో కొంత మందికి ఇళ్ల పట్టాలు పొందిన వారికి చాలా మందికి పట్టాలు అందలేదన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చెప్పేది బారెడు చేసేది మూరెడు అన్న విధంగా పరిస్థితి తయారైందన్నారు. ఎవ్వరికీ ఇళ్లు లేకపోయినా తాము ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తామనిచెబుతున్న మాటలు పచ్చి అబద్దాలని ఆయన తెలియజేశారు. తాము ఏ గ్రామానికి వెళ్లినా ఇళ్లు లేదన్న విషయాన్ని తమ దృష్టికి సమస్యలు తీసుకువస్తున్నారని, దీనికి ప్రభుత్వం కచ్చితంగా సమాధానంచెప్పాలని ఆయన ప్రశ్నించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తెలుగుదేశం పార్టీ అమలు చేస్తుందని టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదవానికి ఇంటి పట్టా ఇవ్వడంతోపాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యతలను తీసుకుంటామని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.

## అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే సతీమణి

ధర్మవరం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి

పట్టణంలోని 27వ వార్డు వైఎస్‌ఆర్ కాలనీలో ఉన్న శివాలయంలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తన వంతు సహాయంగా అన్నదాన కార్యక్రమానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి సుప్రియ ఆలయ కమిటీ వారికి నగదు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్రమంలోనే గత నాలుగు సంవత్సరాలుగా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటూ.. ఆర్థిక సాయాన్ని అందజేస్తూ.. పేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి అలాంటి వారికి ల్యాబ్ టాప్‌లను అందిస్తూ.. ఒంటరి మహిళలకు, అనాధలకు, పేద కుటుంబాలకు ఆర్థికసాయాన్ని అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.

## తెలుగు యువత అధ్యక్షుడిగా కృష్ణమోహన్

గుడిబండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



తెలుగు యువత అధ్యక్షులు కృష్ణమోహన్

మండల పరిధిలోని ఆచార్య పాళ్యం గ్రామానికి చెందిన కృష్ణమోహన్ స్వామి తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాకు ఈ పదవి రావడానికి కారణమైన మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల అధ్యక్షులు మద్దనకుంటప్పకు కృతజ్ఞతలుతెలిపారు. అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు తనవంతు కృషిచేస్తానని, చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ఈ క్రమంలో కృష్ణమోహన్‌కు పలువురు యువకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ డిఇఓకు ఎస్‌టియు వినతి

పుట్టపర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌టియు నాయకులు

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్‌టియు సంఘం నాయకులు డిఇఓ మీనాక్షికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ విద్యాసంవత్సరంలో జరిగే 10వ తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీ నుండి, త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను, గర్భిణీలను, చిన్నపిల్లలల తల్లులను, మెడికల్ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయు లను, బధిర ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. 11వ పిఆర్‌సి బకాయిలు, డిఎ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను, పిఎఫ్, ఎపిజిఎల్ ఐ లోన్‌లు, పార్ట్‌ఫైనల్స్ బకాయిలను త్వరలో చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని భోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాల ని, వివిధరకాల యాప్‌లను తగ్గించాలని, సిపిఎస్ మరియు జిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, ప్రాథమిక పాఠశాల మనుగడకు విఘాతం కలిగించే జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని, జిల్లాలో నిలిచిపోయిన తెలుగు, ఇంగ్లీష్ ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, కెజిబివి ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలని, కాంట్రాక్ట్, బెట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెండు డిఎలను మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెండు డిఎలను మంజూ రు చేయాలని, ఉపాధ్యాయులకు అప్రెంటీస్ విధానం రద్దు చేయాలని, గత సంవత్సరం స్పాట్ వ్యాల్యుషన్ రెమ్యునరేషన్ ఉపాధ్యాయులకు చెల్లించాలని, మెడికల్ బిల్లులు త్వరితగతిన చెల్లించాలని కోరారు.

## మల్లేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపు

**కంబదూరు,పిబ్రవరి 22,ప్రభాతవార్త:** కంబదూరు మల్లేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపురు గురువారం దేవాదాయ శాఖ అధికారులు లెక్కించారు. ఆలయ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, ఇన్‌చార్జ్ ఈఓ నరసింహామూర్తి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరగగా 217326 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

# వైసీపీకి పేద ప్రజలే గుణపాఠం చెబుతారు

## - కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తలుపుల,ఫిబ్రవరి 22 ,ప్రభాతవార్తః

పేదలను నిలువునా మోసం చేసిన వైసీపి ప్రభుత్వానికి వారే తగిన గుణపాఠం చెబుతారని కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు.మండలపరిదిలోని సంగటివారిపల్లి గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన వ్యక్తి జగనన్నారు.వైసీపి ప్రభుత్వానికి దాచుకోవడం దోచుకోవడమే వీరికి అభివృద్దన్నారు.వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వైసీపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ఓటర్లను అభ్యర్థించారు.తెలుగుదేశం పార్టీపై ప్రజలు భారీ విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఖచ్చితంగా తెలుగుదేశం జెండా ఎగురుతుందన్నారు.అనంతరం కురుగుట్టపల్లి సమీపంలో హంద్రీనీవా కాలువను పరిశీలించి కాలువ నీళ్ళు ఈ ప్రభుత్వంలో 5సంవత్సరాలు గడిచినా తలుపుల,గాండ్లపెంటకు నీళ్ళు రాలేదన్నారు.వారం రోజుల్లో నీటిని విడుదల చేయకపోతే మేమే స్వచ్ఛంగా రైతులతో కలిసి నీటి ని విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో వాల్మీకి స్కూ ల్స్ అధినేత పవన కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ ముబారక్,మాజీ ఎంపిపి విజయారెడ్డి, మం డల కార్యదర్శి జయచంద్ర, శంక ర,సర్పంచ్‌లు శ్రీరా మిరెడ్డి, మల్లి, ఓబుళరెడ్డి, పురుషోత్తం రెడ్డి, సుదంర్శన్‌రెడ్డి తదితర నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటర్లను అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

# వ్యవసాయ కార్యాలయం నందు సమగ్ర శిక్షణా కార్యక్రమం



వ్యవసాయ సమగ్ర శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడిఏ, చైర్మెన్ రమణారెడ్డి

నల్లచెరువు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు వ్యవసాయ అధికారి భారతి ఆధ్వర్యంలో గురువారం వేరుశనగ వరి పంటలపై సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఏబి చైర్మెన్ రమణారెడ్డి, ఏడిఏ సనావుల్లాలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ , వరి పంటకు వచ్చే తెగుళ్ళు రోగాల గురించి సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించిన స్ప్రేలను పంటలకు పిచికారి చేస్తే రోగాలు పోతాయన్నారు. వేరుశనగ ముడ్వకుల్ల తెగులకు సంబంధించిన మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కవిత, విఏఏలు, విహెచ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాలంటీర్‌ల వందనం కార్యక్రమానికి హాజరవుతున్న పూల, మక్బుల్ అహ్మద్

నల్లచెరువు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గీతామందిరం నందు ఈ రోజు వాలంటీర్‌ల వందనం కార్యక్రమం ఉదయం 10:15 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్, వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డిలు పాల్గొనడం జరుగుతుందని వైసిపి మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి గురు వారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కావున మండల వైసిపి నాయ కులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వాలంటీర్‌లు, గృహ సారథులు ఈ కార్యక్రమానికి తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని గురువారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

సిఈసి



కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్, సిఈసి సభ్యులు పూలశ్రీనివాసరెడ్డి ఫైల్‌ఫోటో

# పత్రికా స్వేచ్ఛను కాపాడండి

## -ఎస్,ఐకి వినతిపత్రం అందచేసిన తలుపుల మండల విలేకరులు

తలుపుల,ఫిబ్రవరి 22 ,ప్రభాతవార్తః

రాప్తాడు సిద్దం సభలో ఆంధ్రజ్యోతి పత్రికా విలేకరిపై అలంలరిమూకలు దాఢి చేయం హేయమైన చర్యని,పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ఎస్,ఐ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు.ప్రజాస్వామ్యంలో పత్రికా విలేకరులపై దాఢి చేయడం అమానుషమని తెలిపారు.దాఢి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని తెలిపారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలి

## - జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి వారి రక్షణ బాధ్యతలు తీసుకోవాలని జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న జర్నలిస్టుల మీద దాడులకు నిరసిస్తూ జర్నలిస్టు అసోసియేషన్ ఛలో అనంతపురం కార్యక్రమానికి పిలుపు నివ్వడంతో వారి పిలుపు మేరకు జనసేన పార్టీ తరుపున మద్దతు తెలిపి సంగమేష్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీలో పాల్గొని అనంతరం జర నలిస్టు సంఘం వారు ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా పాలనలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని మొన్న శ్రీకృష్ణపైన నిన్న కర్నూల్‌లో ఈనాడు కార్యాలయంపై వైకాపా మూకలు దాడులకు తెగబడుతున్నా పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తోందని జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఆమె పేర్కొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పెండ్యాల శ్రీలత

# ధర్నాకు వెళ్లకుండా పోలీసులు నోటీసులు జారీ

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ఏపి జేఏసి జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27న విజయవాడలో నిర్వహించే ధర్నాకు వెళ్లవద్దంటూ డెమాక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కట్టుబడి లాజమ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మండల కేంద్రంలో ఇంట్లో ఉన్న అతనికి గురువారం హెడ్‌కానిస్టేబుల్ వెంకటరాముడు నోటీసు అందించారు. ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయపరమైన హక్కులు సాధించుకునేందుకు ధర్నాకు వెళ్లవద్దని నోటీసులు ఇవ్వడం సరైనది కాదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలియచేసేందుకు సైతం వీలులేకుండా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు.



నోటీసులు అందిస్తున్న హెడ్‌కానిస్టేబుల్

# ఎంటిఎస్ ఉపాధ్యాయుడుకి చేయూత



ఎంఈఓకు డబ్బును అందచేస్తున్న దాతలు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండలంలోని కమ్మవారిపల్లిలో ఎంపిపి పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న నేలకోటప్ప ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం విదితమే. అనారోగ్యానికి గురైన ఉపాధ్యాయుడుకు మరింత మెరుగైన సేవలు అందించేయాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్ చౌదరి, ఓడిసి సింగిల్ విండో అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, హోటల్ నిర్వాహకుడు వెంకటనారాయణ, నాగరాజు, జయపాల్‌రెడ్డి, నాగేంద్రలు తమ వంతు సాయంగా రూ 20500 ఎంఈఓ సురేష్‌బాబుకు గురువారం అందచేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.

# పట్టుకున్న మద్యం బాటిళ్ళతో ఎస్,ఐ దిలీప్‌కుమార్

## 12 మద్యం బాటిళ్ళు పట్టివేత

తలుపుల,ఫిబ్రవరి22,ప్రభాతవార్తః

మండలపరిదిలోని నంగివాండ్లపల్లి చెందిన ఆదినారాయణమ్మ అక్రమంగా అమ్ముతున్న12 మద్యం బాటిళ్ళను పట్టుకున్నట్లు ఎస్,ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.180 యంఎల్ మద్యం బాటిళ్ళను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మండల వ్యాప్తంగా ఎక్కడ అక్రమ మద్యం అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యాడికిలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ



కాలనీలో పర్యటిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

యాడికి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీది ,లో గురువారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించారు. ఇందులో భాగంగా కాలనీలో నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులు, జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలతో కలిసి పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిం చాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం

యాడికి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సంతమార్కెట్ సమీపంలోని నూతన కళ్యాణమండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపిఎం చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని వెలుగు సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రైలు నుండి జారిపడి వృద్ధుడు మృతి

యాడికి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

యాడికి మండలం ఏ.తిమ్మాపురం గ్రామ సమీపంలో గురువారం ఓ వృద్ధుడు రైలు నుండి జారిపడి మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. గుత్తి జిఆర్‌పి ఎస్ఐ నాగప్ప వృద్ధుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ద ర్యాప్తు చేస్తున్నట్లు జిఆర్‌పి ఎస్ఐ తెలిపారు. వృద్ధుడి వివరాలు తెలియాల్సి వుంది.



మృతి చెందిన వృద్ధుడు

# వైకాపాను గెలిపించండి - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో మరోమారు వైకాపాను గెలిపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన పట్టణంలోని నంద్యాలరోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల యోగక్షేమాలు తెలుసు కుంటూ ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రానున ్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన జె.సి అశ్మిత్‌రెడ్డి



వధూవరులతో జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకలకు తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. వివాహాలకు హాజరైన జె.సి అశ్మిత్‌రెడ్డికి వధూవరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, జె.సి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన వైసిపి నాయకున్ని పరామర్శించిన హర్షవర్ధన్‌రెడ్డి



గాయపడిన వైసిపి నాయకున్ని పరామర్శిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న మండలం లోని గుడిపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వాసును గురువారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శి ంచారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను హర్షవర్ధన్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన సాయిప్రతాప్‌రెడ్డి



వధూవరులను ఆశీర్వదిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని వెలసిన శ్రీషిరిడిసాయినాథున్ని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. అనంతరం కొట్టాలపల్లి గ్రామంలో జరగిన వివాహ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# నేడు వైఎస్ఆర్ ఆసరా, వాలంటీర్లకు వందనం కార్యక్రమం

యల్లనూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని యల ్లనూరు సచివాలయం-2 వద్ద శుక్రవారం వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత కార్యక్రమంతో పాటు వాలంటీర్లకు వందనం కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వీ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జ్ వీరాంజినేయులు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. కావునా మండల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్ ఆసరా లబ్దిదారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దృశ్యం

గాండ్లపెంట,పిబ్రవరి 22,ప్రభాతవార్త: గాండ్లపెంట ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు గాండ్లపెంట వాస్తవ్యులు శ్రీ మోరం హనుమంతరెడ్డి కుమారుడు తిరుమల రెడ్డి,ఈశ్వీతరెడ్డిల వివాహ వేబుకల్లో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశ్వీర్యదించారు.ఎమ్మెల్యేతో పాటు స్థానికి ప్రజా ప్రతినిధులు,వైసిపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## రుద్రంపేట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేస్తాం - జనసేన జయభేరిలో టిసి వరుణ్‌కు అపూర్వ స్వాగతం



ప్రచారం నిర్వహిస్తున్న టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేస్తామని

జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ అన్నారు. జనసేన జయభేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రుద్రంపేటకు చెందిన జనసేన నాయకులు, ఆకుల అశోక్, హరి సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అజయ్‌జోష్‌కాలనీ, మదర్‌థెరిసా కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను ఆదరించి జనసేన టిడిపి పార్టీలను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రుద్రంపేట పంచాయతీ తెలుగుదేశం నాయకులు వైస్‌ప్రెసిడెంట్ వరుణ్‌చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్, సిద్ధు, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, సదానందం, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, నగన కార్యదర్శులు కుమ్మర మురళి, అంజి, సంపత్, వీర మహిళలు సరిత, అంజలి, వర్షిత, అరుణ, రమాదేవి, వరలక్ష్మి, నాయకులు మధుసూదన్, చిరు, చందు, విజయభాస్కర్, రహీం, బాష, బళ్లారి అనిల్, నజీమ్, హిద్దు, పెండ్లిమర్రి శీన, శివ, షెక్షావలి, సాదిక్, నౌషాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ కన్వీనర్ గవ్వల శ్రీనివాసులు, వడ్డే గజేంద్ర, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాలు, సుధాకర్, చిత్ర రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అప్పు చేసి...హాస్టల్స్ విద్యార్థులకు పప్పు కూడు...!

## నాలుగు నెలలుగా మంజూరు కాని డైట్ బిల్లులు - లబోదిబోమంటున్న ఎస్సీ,ఎస్టీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ప్రతి నెల హాస్టల్ విద్యార్థుల (భోజనం) డైట్ బిల్లులను చెల్లించాల్సి న ప్రభుత్వం గత నాలుగైదు నెలలుగా చెల్లించడం లేదు. దీంతో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ వార్డెన్లు అప్పు చేసి విద్యార్థులకు పప్పు కూడు పెడుతు న్నారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ-58, బీసీ-55, ఎస్టీ-5 హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువు కుంటున్నారు. ఎస్సీ హాస్టల్స్‌కు గత అక్టోబర్ నుంచి జనవరి వరకు నాలుగు నెలలు డైట్ బిల్లులు మంజూరు కాలేదు. మరో ఎనిమిది రోజులు గడిస్తే ఐదు నెలలు అవుతాయి. మూడు నెలల బిల్లులు గత కొన్ని రోజులుగా ఆర్‌బిఐలోనే ఆగిపోయాయని, జనవరి నెల బిల్లు పెట్టడానికి సిఎఫ్ఎంఎస్‌లో ఫ్రిజింగ్ వచ్చిందని తెలిసింది. అదే విధంగా ఐదు ఎస్టీ హాస్టల్స్‌కు నవంబర్, డిసెంబర్, జనవరి మూడు నెలలు, మరో ఎనిమిది రోజులు గడిస్తే నాలుగు నెలలుగా డైట్ బిల్లులు పెంగింగ్‌లో ఉన్నాయని సమాచారం. తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవో పరిధిలోని హాస్టల్స్‌కు గత సెప్టెంబర్ నుంచి జనవరి వరకు డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఇక అనంతపురం, కళ్యాణదుర్గం ఏబీసీడ బ్ల్యూవోల పరిధిలోని హాస్టల్స్‌కు డిసెంబర్, జనవరి రెండు నెల డైట్ బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆయా హాస్టల్స్ వార్డెన్లు తమ తమ హాస్టల్స్‌లోని విద్యార్థులకు భోజనం పెట్టడానికి అప్పులు తెచ్చి విద్యార్థులకు పప్పు కూడు పెడుతున్నట్లు సాక్షాత్తూ వార్డెన్లే చెబుతుండటం విశేషం. మూడు, నాలుగు నెలలుగా డైట్ బిల్లులు మంజూరు కాకపోవడంతో అప్పులు ఇచ్చిన వారు అప్పులు చెల్లించాలని వార్డెన్లపై ఒత్తిడి చేస్తున్నట్లు పలువురు వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని చెబుతున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదని, రాష్ట్రం లోని అన్ని జిల్లాలో ఉందని, కనీసం ఇప్పటికైనా ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు స్పం దించి పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులను వెంటనే మంజూరు చేసేలా చర్యలు తీసు కోవాలని పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ హా స్టల్స్ వార్డెన్లు కోరుతున్నారు.



ఎస్సీ వేల్ఫేర్ జేడీ మదు సూధన్‌రావు



డిటిడబ్ల్యూవో రామాంజినేయులు



బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి

ఏ క్షణమైనా ఖాతాల్లో పడొచ్చు :ఎస్సీ వేల్ఫేర్ జేడీ

మదుసూధన్‌రావు అనంతపురం జి ల్లాలోని ఎస్సీ హాస్ట ల్స్‌కు నాలుగు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. మూడు నెలల బిల్లులు ఆర్‌బిఐలో ఉన్నాయి. ఆ బిల్లులు ఏ క్షణమైనా ఖాతా ల్లో జమ కావచ్చు. జనవరి నెల బిల్లు కూడా వెంటనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటాము.

**బిల్లులు పెట్టడం జరిగింది : డిటిడబ్ల్యూవో రామాంజినేయులు**

జిల్లాలోని ఐదు హాస్టల్స్‌కు నవంబర్, డిసెంబర్, జనవరి మూడు నెలల డైట్ బిల్లులు పెట్టామని, అవి ప్రస్తుతం సిఎఫ్ఎంఎస్‌లో ఉన్నాయని, త్వరలోనే ఖాతాల్లో జమ అవుతాయి. ఫిబ్రవరి నెలకు కూడా బడ్జెట్ వుంది. ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉన్నాము.

**బిల్లులు రాని మాట వాస్తవమే : బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి**

జిల్లాలోని తాడిపత్రి డివిజన్‌లోని బీసీ హాస్టల్స్‌కు సెప్టెంబర్ నుంచి జనవరి వరకు డైట్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్న మాట వాస్తవమే. సరిపడే బడ్జెట్ రాకపోవడంతోనే ఆలస్యం అయింది. ఈ బిల్లులతో పాటు అనంతపురం, కళ్యాణదుర్గం డివిజన్లలోని హాస్టల్స్‌కు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల బిల్లులు త్వరలోనే చెల్లిస్తాం.

